ప్రజాజ్యోతి
నల్లగొండ-సూర్యాపేట
యాదాద్రి భువనగిరి
సోమవారం | 17 | జూన్ | 2024
పేజీలు: 7

# సర్కార్ స్కూళ్లలో సౌకర్యాల కల్పన నా బాధ్యత

నాణ్యమైన విద్యను అందించటం ఉపాధ్యాయుల బాధ్యత
ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే బిఎల్ఆర్



2

# 'ఇందిరమ్మ' దరఖాస్తులపై సర్కార్ ఫోకస్

- ఇండ్ల కోసం 82.82 లక్షలు అర్జీలు
- ప్రభుత్వానికి సవాలుగా అర్హుల ఎంపిక



మూడు నెలల్లో అర్జీల పరిశీలనకు కార్యాచరణ
ఏడాదికి 4.50 లక్షల చొప్పున ఐదేళ్లలో 22.50 లక్షల ఇండ్ల నిర్మాణానికి ప్రణాళిక
ఇతర రాష్ట్రాల్లో గృహ నిర్మాణ పథకాలపై అధ్యయనానికి రాష్ట్ర బృందం
ఇప్పటికే ఇండ్ల నిర్మాణం కోసం రూ. 7,740 కోట్ల కేటాయింపు
హడ్కో ద్వారా అదనంగా రూ.1000 కోట్లు మంజూరు

నిడమనూరు,జూన్ 16(ప్రజాజ్యోతి): రాష్ట్రంలో ఇండ్లు లేని నిరుపేదల సొంతింటి కల త్వరలోనే ఫలించనుంది. అధికారంలోకి వచ్చాక ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తామని అసెంబ్లీ ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన కాంగ్రెస్.. సాధ్యమైనంత త్వరగా ఇప్పుడా వాగ్దానాన్ని నెరవేర్చాలని భావిస్తున్నది. తాజాగా ఎన్నికల కోడ్ ముగియడంతో ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులపై ఫోకస్ పెట్టిన రాష్ట్ర సర్కార్.. వచ్చే మూడు నెలల్లో ఇండ్ల కోసం వచ్చిన అర్జీలను పరిశీలించి అర్హుల లెక్కను తేల్చాలని నిర్ణయం తీసుకున్నది. అందుకు సంబంధించిన కార్యాచరణను ముమ్మరం చేసింది.

### ఇండ్ల కోసం 82.82లక్షల అర్జీలు

ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు,అర్హుల ఎంపిక విషయంలో ఎలాంటి వివాదాలు తలెత్తకుండా పారదర్శకంగా ఉండేలా ..మిగతా 2లో



# ఆధునిక సౌకర్యాలతో త్రిపుర ఇన్ను నిర్మించడం అభినందనీయం

### రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

నల్లగొండ, జూన్ 16, ( ప్రజా జ్యోతి): నల్లగొండ ప్రజలకు కార్పోరేట్ స్థాయిలో సేవలు అందించేంద కు ఆధునిక సౌకర్యాలతో త్రిపుర ఇన్ను నిర్మించడం అభినందనీయమని రాష్ట్ర రోడ్లు భవనాల సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నిర్వాహకులు వేనే పల్లి లక్ష్మణరావు, గోన విష్ణువర్ధన్ రావు లను అభినందించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని హైదరాబాద్ రోడ్డులో నూతనంగా నిర్మించిన త్రిపుర ఇన్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన నిర్వహించి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాణ్యమైన సేవలతో ప్రజల విశ్వాసాన్ని పొందాలన్నారు. అదేవిధంగా త్రిపుర ఇన్ నిర్వహకులు మాట్లాడుతూ పట్టణానికి దూర ప్రాంతాల నుండి జిల్లా కేంద్రానికి వచ్చే వ్యాపారస్తులు, రాజకీయ ప్రముఖులు, వీఐపీలు, అధికారులు, అన్ని వర్గాల ప్రజలు బస చేయడానికి విలాసవంతమైన సౌకర్యాలతో నిర్మించడం జరిగిందన్నారు.ఎగ్జిక్యూటివ్ రూమ్స్, డీలక్స్ రూమ్స్, డీలక్స్ ప్లస్ రూమ్స్ ను అందుబాటులోకి తెచ్చామని తెలిపారు.అదేవిధంగా 24 గంటల పవర్ బ్యాక్అప్ ఇంటర్నెట్ సౌకర్యం కల్పించామని, ఈ సౌకర్యాలను వినియోగదారులు ఉపయోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో వేనేపల్లి చందర్రావు, ఎమ్మెల్సీ కోటిరెడ్డి, మునిసిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి,వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్,స్థానిక కౌన్సిలర్ ఊటుకూరు వెంకటరెడ్డి,కాంగ్రెస్ పట్టణ పార్టీ అధ్యక్షులు గుమ్ముల మోహన్ రెడ్డి, బిజెపి పార్లమెంట్ కన్వీనర్ బిజెపి మున్సిపల్ ఫ్లో లీడర్ బండారు ప్రసాద్, రావిరాల వెంకటేశ్వర్లు, మాదగోని శ్రీనివాస్ గౌడ్, జగన్మోహన్రావు ,పాండురంగారావు, వేనేపల్లి సాత్విర్రావు తదితరులు పాల్గొన్నారు.

# నల్గొండ జిల్లా నూతన కలెక్టర్‌గా సి.నారాయణరెడ్డి



నల్లగొండ జూన్ 16, (ప్రజా జ్యోతి): ఆదివారం బాధ్యతలను స్వీకరించారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని పలువురు జిల్లా కలెక్టర్లను బదిలీ చేయగా నల్గొండ జిల్లా కలెక్టర్ గా పని చేస్తున్న దాసరి హరిచందన బదిలీ అయ్యారు.ఆమె స్థానంలో నూతన జిల్లా కలెక్టర్ గా సి. నారాయణరెడ్డి నియమితులైన విషయం తెలిసిందే. వికారాబాద్ జిల్లా కలెక్టర్ గా పని చేస్తున్న ఆయన ఆదివారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కలెక్టర్ చాంబర్లో జిల్లా కలెక్టర్ గా పదవి బాధ్యతలను చేపట్టారు ముందుగా నల్గొండ జిల్లాకు చేరుకున్న నూతన జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి కి స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహం వద్ద రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, నల్గొండ ఆర్డీవో రవి, స్థానిక తహసీల్దార్ శ్రీనివాసులు పుష్ప గుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. అనంతరం నూతన కలెక్టర్ నేరుగా జిల్లా కలెక్టర్ కార్యాలయనికి చేరుకోగానే స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర,కలెక్టరేట్ ఏ ఓ మోతిలాల్ పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు . నల్గొండ జిల్లా నూతన కలెక్టర్ గా పదవి ..మిగతా 2లో



## నల్గొండ జిల్లా నూతన కలెక్టర్‌గా సి.నారాయణరెడ్డి

మొదటి పేజీ తరువాయి...

బాధ్యతలను స్వీకరించిన సందర్భంగా నూతన కలెక్టర్ సి.నారాయణ రెడ్డి కి పలువురు జిల్లా అధికారులు, సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. నూతన జిల్లా కలెక్టర్ కు స్వాగతం పలికిన వారిలో సమాచార శాఖ సహాయ సంచాలకులు యు.వెంకటర్శ్వర్లు, పంచాయతీరాజ్ ఈ ఈ భూమయ్య , పబ్లిక్ హెల్త్ ఎస్ ఈ వెంకటేశ్వర్లు , జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ కోటేశ్వరరావు,మిషన్ భగీరథ ఎస్ ఈ వెంకటేశ్వర్లు, కలెక్టర్ కార్యాలయ పరిపాలనాధికారి మోతిలాల్, జిల్లా కలెక్టర్ సిసిలు ప్రసాద్, కరుణాకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ సహజం

### విధి నిర్వహణలోనే పేరు ప్రతిష్టలు సాధించాలి

### ఎమ్మెల్సీ అలుగువెల్లి నర్సిరెడ్డి

నల్గొండ జూన్ 16,(ప్రజా జ్యోతి) : ప్రతి ఉద్యోగికి పదవి విరమణ అనేది సహజమని విధి నిర్వహణలో ఉన్నప్పుడే పేరు ప్రతిష్టలు సాధించాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. నల్గొండ మండలం చందన పల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న పల్లెబోయిన వసంత రేణుక పదవి విరమణ పొందిన సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సన్మాన కార్యక్రమానికి ఉమ్మడి రాష్ట్రాల సమాచార ప్రధాన కార్యదర్శి డాక్టర్ వర్రే వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీ బడుగు లింగ యాదవ్ లు పాల్గొని శ్యాంసుందర్ వసంత రేణుకలను ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆమె విధి నిర్వహణలో విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగడానికి

ఎంతో కృషి చేసిందని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలో చదివిన చాలామంది విద్యార్థులు నేడు ఉన్నత స్థానాలలో ఉన్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అన్ని రంగాలలో మౌలిక వసతులు కల్పించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టల్ కూడా ప్రభుత్వం భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం వసంత రేణుక మాట్లాడుతూ 38 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో ఉండి విద్యార్థులకు విద్యను అందించడం జరిగిందని తోటి ఉపాధ్యాయులు, ఉన్నత విద్యాధికారుల సహకారం సలహాలు సూచనలు తీసుకోవడం జరిగిందని అన్నారు. సన్మాన కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి అరుంధతి, యు టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు, టీఎస్జీవో రాష్ట్ర నాయకుడు శ్రవణ్ కుమార్, టి పి యు ఎస్ రాష్ట్ర నాయకుడు అలుగుబెల్లి పాపిరెడ్డి, సమాచార హక్కు చట్టం వ్యవస్థాపక



అధ్యక్షుడు ఎర్ర మాద కృష్ణారెడ్డి,గ్రామ ఎంపీటీసీ ఇందిరమ్మ, తాజా మాజీ సర్పంచ్. సురభి మణెమ్మ, పాఠశాల కమిటీ చైర్మన్ పాలడుగు పద్మ, పాఠశాల ఉపాధ్యాయులు శారద,రేష్మ బేగం, కుటుంబ సభ్యులు, సత్యనారాయణ పిల్లి వసంత సత్యనారాయణ పిల్లే, మల్లేశ్వరి సంఘం, వసంతశ్రీకాంత్ యాదవ్, పల్లెబోయిన చందన, జ్యోతిర్మయి, కుమారి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# 'ఇందిరమ్మ' దరఖాస్తులపై సర్కార్ ఫోకస్

మొదటి పేజీ తరువాయి...

ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకుంటోంది. దీంతో ఏళ్ల నుంచి సొంతిళ్ల కోసం ఎదురుచూస్తున్న నిరుపేదల్లో ఆశలు చిగురించాయి. కాగా ఇప్పటికే గతేడాది డిసెంబర్ 28 నుంచి ఈ ఏడాది జనవరి 6 వరకు రాష్ట్రవ్యాప్తంగా స్వీకరించిన ప్రజాపాలన దరఖాస్తుల్లో 82.82లక్షల మంది నుంచి ఇందిరమ్మ ఇండ్ల కోసం అర్జీలు పెట్టుకున్నట్లు గుర్తించింది. వారి వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేసు కున్న ప్రభుత్వం.. ఈ ఏడాది ఫిబ్రవరిలో ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు రూ.7,740 కోట్లు కేటాయించింది. అదేసమయంలో వాటి నిర్మాణాలకు సంబంధించిన మార్గదర్శకాలు సైతం జారీ చేసింది. మరోవైపు ఈ ఏడాది మార్చి 11న భద్రాచలంలో సీఎం రేవంత్ రెడ్డి .. ఇండ్ల నమూనాలను ఆవిష్కరించి ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించిన విషయం తెలిసిందే. ఇటు రాష్ట్ర ప్రభుత్వం సైతం ఇండ్ల నిర్మాణాల కు భారీగా నిధులు కేటాయించడంతో హడ్కో సైతం సుమారు రూ.1000 కోట్ల రుణం మంజూరు చేసింది. ఇందులో పట్టణ ప్రాంతాల ఇళ్లకు కేంద్రప్రభుత్వం నుంచి కొంత మొత్తం అందనుండగా ఆయా లెక్కలను అధికారులు ఇప్పటికే సిద్ధం చేశారు.

### -ఇతర రాష్ట్రాలకు బృందాలు..!

పేదల సొంత ఇంటి కలను సాకారం చేసే క్రమంలో ఇతర రాష్ట్రాలు అమలుచేస్తున్న గృహ నిర్మాణ పథకాల విధివిధానాలను అధ్యయనం చేయాలని తెలంగాణ

సర్కార్ నిర్ణయం తీసుకున్నది. ఆయా రాష్ట్రాల అనుభవాలను పరిగణనలోకి తీసుకోవటం ద్వారా తెలంగాణలో పథకాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు అవకాశం ఉంటుందని ప్రభుత్వం భావిస్తున్నది. ఈ అంశంపై ఇటీవల నిర్వహించిన ఉన్నతస్థాయి సమావేశంలో గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులకు దిశానిర్దేశం కూడా చేశారు. ప్రభుత్వ ఆదేశాలతో అధికార బృందాలు త్వరలోనే ఇతర ఆయా రాష్ట్రాల్లో పర్యటించనున్నాయి.

### -ఎంపిక సవాలే..!

ఇందిరమ్మ ఇండ్లకు అర్హులైన వారిని ఎంపిక చేయడం జిల్లా అధికార యంత్రాంగంతో పాటు ప్రభుత్వానికి సవాలుగా మారింది. ఏడాదికి 4.50 లక్షల చొప్పున ఇండ్లు నిర్మిస్తున్నట్లు రాష్ట్ర సర్కార్ ఇప్పటికే ప్రకటించింది. ఇప్పటికే పలు చోట్ల ఆ ఇండ్ల నిర్మాణాలు మొదలుపెట్టింది. అవి పూర్తయ్యే వరకు ఎంత కాలం పడుతుందో చెప్పలేని పరిస్థితి నెలకొన్నది. ఇలా ఏడాదికి 4.50లక్షల చొప్పున ఇండ్లు నిర్మించినా ఐదేండ్లకు కేవలం 22.50 ఇండ్ల నిర్మాణాలకు మాత్రమే అవకాశం ఉంది. కానీ ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులు మాత్రం 82 లక్షలకు పైగా ఉండడంతో వారిలో ప్రాధాన్యత ప్రకారం అర్జీల వడపోత, అసలైన లబ్దిదారులను ఎంపిక చేయడం అటు అధికారులు, ఇటు ప్రభుత్వానికి సవాలుగా మారింది. అయితే క్షేత్రస్థాయిలో ఈ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తుంటే.. అధికారులు సైతం ప్రభుత్వం నుంచి సూచనలు వస్తేనే ముందడుగు వేయాలనే నిర్ణయంతో ఉన్నారు. మరోవైపు ఖాళీ జాగా ఉన్న వారికి ఆ స్థలంలో ఇంటి నిర్మాణానికి ఇచ్చే నిధులను నాలుగు దశల్లో విడుదల చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.

## సర్కార్ స్కూళ్లలో సౌకర్యాల కల్పన నా బాధ్యత

### నాణ్యమైన విద్యను అందించటం ఉపాధ్యాయుల బాధ్యత

### ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే బిఎల్ఆర్



మిర్యాలగూడ, జూన్ 16,(ప్రజాజ్యోతి): ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసేందుకు సమిష్టి కృషి అవసరమని... నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన ఎమ్మెల్యేగా తన బాధ్యతని... విద్యార్థులకు నాణ్యమైన చదువు అందించే బాధ్యత ఉపాధ్యాయులు విద్యాశాఖ అధికారులదని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బిఎల్ఆర్ ) అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ఆదివారం మిర్యాలగూడ పట్టణంలోని ఎస్వీ కన్వెన్షన్ హాల్లో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ తో కలిసి బిఎల్ఆర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రైవేట్ పాఠశాలలో వేలాది రూపాయలు ఫీజులు చెల్లించలేక పేద మధ్యతరగతి వారు చదువుకు దూరం అయ్యే పరిస్థితి ఏర్పడిందని,తమ ప్రభుత్వం సర్కార్ పాఠశాల బలోపేతానికి కృషి చేస్తుందని అన్నారు. నియోజకవర్గ ప్రజాప్రతినిధిగా ప్రభుత్వం అందించే పథకాలతో పాటు పాఠశాలల మౌలిక వసతుల కల్పన కోసం తన సొంత నిధుల నైనా వెచ్చించి కృషి చేస్తానన్నారు. తన పదవీకాలం అంతా ప్రభుత్వ పాఠశాలలు, ఆస్పత్రుల అభివృద్ధిపైనే ప్రత్యేక దృష్టి పెట్టానని అన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు ఎక్కువ విద్యార్హతలు, నైపుణ్యం కలిగి ఉంటారని, విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి విద్యా బోధన చేయాలని, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా విద్యను అందజేసేందుకు ప్రతి ఉపాధ్యాయుడు అంకిత భావంతో పనిచేయాలని కోరారు. గతంలో ఎలా వ్యవహరించిన ఇప్పటినుండి ఉపాధ్యాయులు విధుల పట్ల అంకితభావంతో పనిచేయాలని కోరారు.వారానికి రెండు మూడు రోజులకోసారి పాఠశాలలను ఆకస్మిక అతనికి చేస్తానన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యా విధానాన్ని, అందిస్తున్న ఉచిత సేవలను సామాన్య ప్రజలకు అర్థమయ్యేలా ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు ప్రయత్నించి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతం పెంచాలని కోరారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ 10వ తరగతిలో పది జీపీఏ సాధించిన విద్యార్థులను ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి బాలాజీ నాయక్, పి ఆర్ టి యు.టిజి యుటిఎఫ్,టిజియుఎస్, ఎస్ టి యు, టిపియూఎస్ తదితర ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సీతారామ శివాలయం దుర్గ భవాని దేవాలయం మొదటి వార్షికోత్సవం

పెన్ పహాడ్ ప్రతినిధి జూన్ 16(ప్రజా జ్యోతి): మండల పరిధిలోని ధూపహాడ్ గ్రామములో నూతనముగా శ్రీ సీతారామచంద్ర స్వామి, శివాలయం, దుర్గాభవాని ,దేవాలయం మొదటి వార్షికోత్సవం ఈనెల18 వ తారీఖున మంగళవారం రోజున వేద పండితులచే పచ్చని తోరణ అలంకరణ అగ్ని హెూమం, విగ్నేశ్వర పూజా కార్యక్రమం, జలబిందలచే అభిషేకం, దేవతమూర్తులకు నూతన వస్త్ర అలంకరణ, జరుగుతుందని దేవాలయ నిర్మాణ కర్త బిట్టు నాగేశ్వరరావు తెలిపినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన దేవాలయం నిర్మాణం జరిగి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భమున మొదటి వార్షికోత్సవం వేద పండితులచే అంగరంగ వైభవంగా జరిపించటం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో ధూపహాడ్ గ్రామ ప్రజలు అందరూ పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలు పొంది తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని గ్రామ ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో వేద పండితులు ఇరువంటి హరిప్రసాద్ శర్మ గ్రామంలో భక్తమండలి భాజా భజంత్రీలతో కోలాటాలతో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్టు దేవాలయ నిర్మాణ కర్త బిట్టు నాగేశ్వరరావు తెలిపినారు.



# ఐసెట్‌లో రాష్ట్రస్థాయిలో 62వ ర్యాంకు సాధించడం అభినందనీయం

**విద్యతోపాటు పోటీ పరీక్షలకు త్రివేణి కళాశాల లో ప్రత్యేక శిక్షణ**

**త్రివేణి డిగ్రీ కళాశాల విద్యార్థిని వీరం రెడ్డి చందనకు ఐసెట్లో 62వ ర్యాంకు**

**ర్యాంకర్ చందనను అభినందించిన త్రివేణి విద్యాసంస్థల చైర్ పర్సన్ బాణాల వసంత వెంకటరెడ్డి**



కోదాడ టౌన్ జూన్ 16 (ప్రజా జ్యోతి): కోదాడ త్రివేణి డిగ్రీ కళాశాలలో సాధారణ విద్యతో పాటు పోటీ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని విద్యాసంస్థల చైర్ పర్సన్ బాణాల వసంత వెంకటరెడ్డి అన్నారు ఆదివారం కళాశాలలో ప్రభుత్వం ప్రకటించిన ఐసెట్ ఫలితాల్లో తమ కళాశాలకు చెందిన విద్యార్థిని వీరాం రెడ్డి సాయి చందన రాష్ట్రస్థాయిలో 62వ ర్యాంకు సాధించడం పట్ల ఆ విద్యార్థినిని ప్రత్యేకంగా అభినందించి మాట్లాడారు. గతంలో కూడా కళాశాల నుండి పీజీ,బీఈడీ, తో పాటు ఇతర కోర్సుల్లో ఉద్యోగాల ఎంపికలో అనేక మంది విద్యార్థులు ర్యాంకులు సాధించి ఉన్నత లక్ష్యాలకు ఎదిగారన్నారు. చందనను ఆదర్శంగా తీసుకొని మిగతా విద్యార్థులు పోటీ పరీక్షల్లో విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు. చందనకు ఉన్నత విద్యలకు కళాశాల పక్షాన పూర్తి సహకారం అందిస్తామన్నారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సిరికొండ శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ శివ, అధ్యాపకులు కాషాయ్య, లక్ష్మయ్య వెంకటేశ్వర్లు, సాజిద్ తదితరులు పాల్గొన్నారు

# పాల కేంద్రం చైర్మన్ గా పోడేటి మల్లయ్య ఎన్నిక



తుంగతుర్తి జూన్ 16 (ప్రజా జ్యోతి) : తుంగతుర్తి మండల కేంద్రంలోని పాల ఉత్పత్తిదారుల పరస్పర సహకార సంఘం చైర్మన్ గా పోడేటి మల్లయ్య ఆదివారం ఎన్నికయ్యారు. ఈ మేరకు బీజేపీ నాయకులు సంకినేని రవీందర్ రావు నూతన చైర్మన్ ను, పూర్వపు చైర్మన్ లను శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మల్లయ్య మాట్లాడుతూ... సొసైటీ బలోపేతానికి, పాల ఉత్పత్తిదారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఎన్నికకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# రోటరీ క్లబ్ సెంట్రల్ అధ్యక్ష కార్యదర్శులకు ఉత్తమ అవార్డు బహూకరణ

భువనగిరి,జూన్ (ప్రజాజ్యోతి): 16.06.2024భద్రాచలంలో డిస్ట్రిక్ట్ కాన్ఫరెన్స్ మరియు అవార్డ్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అందులో రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ కు ఉత్తమ క్లబ్,పకీర్ కొండల్ రెడ్డికి ఉత్తమ అధ్యక్షుడిగామరియు ఎండి అనీఫ్ మెమన్ గార్లకు బెస్ట్ కార్యదర్శి గా డిస్టిక్ 3150 గవర్నర్,బూసి రెడ్డి శంకర్ రెడ్డి చేతులమీదుగా అవార్డులు అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి లు మాట్లాడుతూ ఉత్తమ అవార్డ్స్ రావడానికి సహ కరించిన రోటరీ క్లబ్ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే సమాజం లో పేద ప్రజలను ఆదుకోవడం కొరకు నిరంతరం గా పాటు పాటు పడతామణి అన్నారు.









# ఘనంగా ఉన్నం చెన్నకేశవులు 21వ వర్ధంతి

నిడమానూరు,జూన్ 16(ప్రజాజ్యోతి) :మేళ్లచెరువు మండలం నెమలిపురి గ్రామంలో 2003జూన్ 16న డ్యూటీలో ఉన్న సమయంలో పోలీసులపై నక్సల్స్ మందు పాత్రకు గురై చనిపోయిన ముగ్గురిలో ఒకరైన నిడమనూరు గ్రామానికి చెందిన కానిస్టేబుల్ ఉన్నం చెన్నకేశవులు 21వ వర్ధంతి సందర్భంగా నిడమనూరు పోలీస్ స్టేషన్ లో ఏర్పాటుచేసిన చెన్నకేశవులు చిత్రపటానికి మిర్యాలగూడ డిఎస్పీ రాజశేఖర్ రాజు పోలీస్ స్టేషన్ సిబ్బంది పులమాలవేసి నివాళులర్పించారు . చెన్నకేశవులు కుటుంబ సభ్యులు , చెన్నకేశవులు జాతీయ క్రీడాకారుడు .ఈ సందర్భంగా నిడమనూరు ఎస్సై గోపాలరావు, పోలీస్ సిబ్బంది ,అతని తోటి క్లాస్మేట్స్ సహచర కబడ్డి క్రీడాకారులు హాజరై అతని జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు. అనంతరం పిల్లలకు బిస్కెట్లు పండ్లు పంపిణీ చేసి, చెన్నకేశవులు గుర్తుగా మిర్యాలగూడ డిఎస్పీరాజశేఖర్ రాజు ఒక మొక్క నాటారు .ఈకార్యక్రమంలో ఉన్నం చిన్నవీరయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కుందూరు లక్ష్మారెడ్డి, ఈశ్వర్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



# అపూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

నాగారం జూన్ 16 ప్రజా జ్యోతి: మండలం కేంద్ర లోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో పదవ తరగతి 1991-92బ్యాచ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నాగారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనము ఆదివారం అలనాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులను పూలమాలతో శాలువాతో సత్కరించారు. వారు మాట్లాడుతూ ఆనాటి బాలలే ఈనాటి ఆత్మీయ నేస్తం , 32 సంవత్సరాల తర్వాత తల్లిదండ్రుల తర్వాత గురువులే ఫాదర్స్ , ఫాదర్స్ డే సందర్భంగా సత్కరించుకోవడం మా జీవితంలో మరుపురాని తీపి జ్ఞాపకంగా



మిగిలిపోతుంది అని అన్నారు . ఉన్నంత అష్టైశ్వర్యాలతో ఉండాలని గురువుల ఆశీర్వదించారు.అనంతరం నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఉపాధ్యాయులు సుదర్శన్, రామలింగం, నారాయణ, రామచంద్రయ్య, పద్మనాభ రవీందర్ రెడ్డి,విద్యార్థి విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న ఆవులు పట్టివేత

**కొండమల్లేపల్లి ఎస్ఐ రామ్మూర్తి**

కొండమల్లేపల్లి, జూన్ 16, ప్రజా జ్యోతి: కొండమల్లేపల్లి లో అక్రమంగా ఆవులను తరలిస్తున్న డీసీఎం వాహనాన్ని పట్టుకున్నట్లు ఎస్సై రామ్మూర్తి ఆదివారం రోజు ఒక ప్రకటనలో తెలిపారు.ఆదివారం తెల్లవారుజామున పెట్రోలింగ్ చేస్తుండగా డీసీఎం వాహనం లో నిడుమనూరు కి చెందిన సతీష్ అనే వ్యక్తి 12 ఆవులను హైదరాబాద్ కు అక్రమంగా రవాణా చేస్తుండగా పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. పట్టుబడిన ఆవులను గోశాలకు తరలించినట్లు ఆయన పేర్కొన్నారు.






# త్యాగాల పండుగ బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన రాజీవ్ సాగర్

తుంగతుర్తి జూన్ 16 (ప్రజా జ్యోతి) : సర్వమత సమ్మేళనం అయిన భారతదేశంలో అన్ని మతాల పండుగలు ఘనంగా జరుగుతాయని, నేడు బక్రీద్ పండుగను జరుపుకునే ముస్లిం సోదరులకు తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మేడే రాజీవ్ సాగర్ శుభాకాంక్షలు తెలిపారు.తన స్వగ్రామంలోని వెలుగుపల్లి గ్రామంలో ఉన్న మసీదుకు మత పెద్దలు అడిగిన వెంటనే పెయింటింగ్ వేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...అన్ని మతాల వారు కలిసిమెలిసి సోదర భావంతో వేడుకలను జరుకునే సంస్కృతి మన దేశంలో ఉందన్నారు. ఈరోజు ముస్లింలు జరుపుకునే అతి ముఖ్య పండుగల్లో ఒకటైన ఈద్-అల్-అదా అనగా బక్రీద్. ఇది ఇస్లాం మతంలో జరుపుకునే రెండవ అతిపెద్ద పండుగ అన్నారు.త్యాగాల ప్రతీకగా చెప్పే బక్రీద్ పండగను మండల ముస్లింలు భక్తి,శ్రద్ధలతో ఉత్సాహంగా జరుపుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా అడిగిన వెంటనే మసీదుకు పెయింటింగ్ వేసిన రాజీవ్ సాగర్ కు ముస్లిం సోదరులు, మత పెద్దలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.





## కళాకారులకు అండగా ఉంటా.

## ఎమ్మెల్యే మందుల సామేల్

నాగారం జూన్ 16 ప్రజా జ్యోతి: కళాకారులకు అండగా ఉంటానని స్థానిక శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు. ఆదివారం నాగారం మండల కేంద్రంలో కళాకారుడు దప్పు సుధాకర్ సంతాప సభలో పాల్గొని మాట్లాడుతూ సమాజంలో కళాకారుల సేవలు మరువలేనివి అని కొనియాడారు. కళాకారుల కుటుంబాలకు ఆపదలో ఉంటే లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించేస్తానని అన్నారు. సందర్భంగా కళాకారుల జీవితాలని గుర్తుచేసుకొని బావోద్వేగానికి గురైనారు. అనంతరం దచ్చన్న దారిలో అంటూ పాట పాడి కళాకారుల పై తన అభిమానాన్ని చాటుకున్నారు. మృతుని కుటుంబానికి 50వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. తదనంతరం సుధాకర్ పాటలసిడిని ఆవిష్కరించారు.

వనగండ్ల సైదులు 10,000, నగదు ఆర్థిక సహాయం. అందజేశారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తొడుసు లింగయ్య వెంకట బిక్షం దశరథ కళాకారులు రాష్ట్ర గాయకురాలు వేముల పుష్ప తెలంగాణ ప్రజా యుద్ధ నౌక ఏపూరి సోమన్న గిద్దె రామ నరసయ్య నేర్నాల కిషోర్ మద్దెల సందీప్ మందుల విజయ కూరం లింగయ్య గడ్డం ఉదయ్ వేణు నాగరాజు మల్లిక అనుదీప్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## దేశముఖిలో ఉచిత ఆరోగ్య శిబిరం

**చిల్డ్రన్ హాస్పిటల్ హెల్త్ చెకప్**



భుదాన్ పోచంపల్లి, జూన్ 16(ప్రజాజ్యోతి): మండలంలోని దేశముఖి గ్రామంలో ఆదివారం రోజున కలర్స్ చిల్డ్రన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో డాక్టర్ ఎన్ ఎస్ కే వాసు, డాక్టర్ నరేష్ కుమార్ వివేకానంద చౌరస్తా వద్ద ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులకు షుగర్ బీపీ హెల్త్ చెకప్ లు, పిల్లలకు ముందస్తు హెల్త్ చెకప్ చేసి ఉచితంగా మందులు అందజేశారు.

# జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాలలో పోస్టుల భర్తీ కోసం దరఖాస్తుల ఆహ్వానం

భువనగిరి,జూన్ 16 (ప్రజాజ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాలలో వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న(32) పోస్టుల భర్తీకి తెలంగాణ ప్రభుత్వ డైరెక్టర్ ఆఫ్,మెడికల్ ఎడ్యుకేషన్ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ అనుమతితో యాదాద్రి భువనగిరి జిల్లా పొరుగు సేవల పద్ధతిలో దరఖాస్తులు ఆహ్వా నిస్తున్నట్లు టీం మెంబర్ సెక్రటరీ బి.శాంతిశ్రీ నేడొక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అర్హులైన అభ్యర్థులు https://yadadri. telangana.gov.in వెబ్సైట్ నుంచి దరఖాస్తును డౌన్లోడ్ చేసుకుని ఈ నెల 18 నుండి 22వ తేది సాయంత్రం 5 గంటలలోగా యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం నందు,గల తెలంగాణ ఎంప్లాయిమెంట్ అసిస్టెంట్ మిషన్ (టీం)ఆఫీసులో అందజేయాలని తెలిపారు. నిర్దేశించిన గడువు తర్వాత వచ్చిన దరఖాస్తులు స్వీకరించబడవని,ఇంతకు పూర్వం ప్రజావాణి లేదా టీం కార్యాలయం యందు అప్లై చేసు కున్న వారు కూడా మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని స్పష్టం చేశారు.పూర్తి వివరాలకు జిల్లా ఉపాధి కల్పనా కార్యాలయం నందు గల టీం ఆఫీస్ నందు లేదా https://yadadri. telangana.gov.in వెబ్సైట్ నందు సంప్రదించాలన్నారు.10 డేటా ఎంట్రీ ఆపరేటర్ల పోస్టుల కోసం ఏదైనా డిగ్రీ గ్రాడ్యుయేషన్ మరియు గుర్తింపు పొందిన ఇన్స్టిట్యూట్ నుండి పీజీడీసీ ఏ సర్టిఫికేట్ ఉండాలని తెలిపారు.4 డిసెక్షన్ హాల్ అటెండెంట్స్ పోస్టుల కోసం పదవ తరగతి ఉత్తీర్ణత మరియు అనాటమీ (డిసెక్షన్ హాల్) లేదా ఫోరెన్సిక్ మెడిసిన్ డిపార్ట్మెంట్ నందు 1 సంవత్సరం అనుభవం ఉండాలని తెలిపారు.

4 ల్యాబ్ అటెండెంట్స్ పోస్టుల కోసం బి ఎస్సి ఎం ఎల్టీ లేదా డి ఎం ఎల్టీ ఉత్తీర్ణత మరియు పారా మెడికల్ బోర్డు యందు రిజిస్ట్రేషన్ అయ్యి ఉండాలని తెలిపారు.

8 సబర్డినేట్ స్టాఫ్ పోస్టుల కోసం పదవ తరగతి ఉత్తీర్ణత కలిగి ఉండాలని తెలిపారు.

2 రికార్డ్ అసిస్టెంట్ పోస్టుల కోసం డిప్లమా ఇన్ మెడికల్ రికార్డ్ మరియు మెడికల్ రికార్డ్ మెయింటెనెన్స్ లో అనుభవం కలిగి ఉండాలని తెలిపారు.

4 థియేటర్ అసిస్టెంట్ పోస్టుల కోసం పదవ తరగతి ఉత్తీర్ణత మరియు గుర్తింపుపొందిన ఇనిస్టిట్యూట్ నుండి ట్రైనింగ్ సర్టిఫికేట్ కలిగి ఉండాలని తెలిపారు.

ఇట్టి పోస్టులను మెరిట్, అర్హతల ఆధారముగా భర్తీ చేయబడునని, యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన 18 నుండి 44,సంవత్సరాల వయస్సు,అర్హతలు కలిగిన అభ్యర్థులు వారి దరఖాస్తుతో పాటు విద్యార్హతలకు సంబంధించిన సర్టిఫికెట్స్, కుల ధృవీకరణ పత్రం, నివాస ధృవపత్రం,ఆధార్ కార్డు, నాల్గవ తరగతి నుంచి పదవ తరగతి వరకు బోనాఫైడ్ సర్టిఫికెట్స్ కాపీలు జతపరచి జిల్లా ఉపాధి కల్పనాధికారి కార్యాలయము లోని తెలంగాణ ఎంప్లాయిమెంట్ అసిస్టెన్స్ మిషన్ (టీమ్) కార్యాలయములో ఈ నెల 18 నుండి 22వ తేది సాయంత్రం,5.00 గంటలలోపు సమర్పించాలని,నిర్దేశించిన గడువు తర్వాత వచ్చిన దరఖాస్తులు స్వీకరించ బడవని,పూర్తి వివరాలకు టీం ఆఫీస్,జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో సంప్రదించాలని ఆమె అట్టి ప్రకటనలో తెలిపారు.

## కెసిఆర్ జైలుకెళ్లడం ఖాయం

**పదేళ్లు నియంత పాలన కొనసాగించాడు**

**దళిత బంధు తో సహా అన్ని అవినీతి పథకాలే**

**మండల ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న**




తుంగతుర్తి జూన్ 16 (ప్రజా జ్యోతి): కేసీఆర్, జగదీశ్ రెడ్డిలు జైలుకు వెళ్లడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ తుంగతుర్తి మండల ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న అన్నారు. ఈ మేరకు ఆదివారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ...నరసింహారెడ్డి విచారణ వద్దన్నారంటే కేసీఆర్ అవినీతిని అంగీకరించినట్లేనని వ్యాఖ్యానించారు. విచారణలో తన పేరు ఉందని కేసీఆర్ బాధపడటంలో అర్థం లేదని అన్నారు.కేసీఆర్ తన హయాంలో ప్రభుత్వ సంస్థలను భ్రష్టు పట్టించారని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో దళిత బంధు తో సహా అన్ని విభాగాల్లోనూ కేసీఆర్ ప్రమేయంతోనే కుంభకోణాలు జరిగాయన్నారు. తప్పులు బయటపడతాయనే భయం కేసీఆర్‌కు పట్టుకుందని అన్నారు. తప్పు చేయకపోతే కమిషన్ ముందు నిరూపించుకోవాలని సూచించారు. విద్యుత్ కొనుగోలు పెద్ద స్కాం అన్నారు. నిజానిజాలు ప్రజలకు తెలియాలన్నారు.

## బోగస్ పింఛన్ల ఏరివేత త్వరితగతిన పూర్తి చేయాలి

**వికలాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు ఆకుల రాము**



హుజూర్ నగర్ జూన్ 16 (ప్రజా జ్యోతి): ప్రభుత్వం బోగస్ వికలాంగుల పెన్షన్ల ఏరివేతను త్వరగా తిన పూర్తి చేయాలని వికలాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షుడు ఆకుల రాము అన్నారు ఆదివారం వికలాంగుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ అర్హులైన వారికి నూతన పింఛన్లు ఇవ్వాల్సిందిగా కోరుచూ స్థానిక నీటిపారుదల శాఖ మంత్రివర్యులు నల్లమద ఉత్తమ్ కుమార్ రెడ్డి రామస్వామిగట్టు వద్ద నిర్మిస్తున్న మోడల్ కాలనీ ఇందిరమ్మ ఇండ్లలో అర్హులైన దివ్యాంగులందరికీ కింది భాగంలో ఇండ్లు ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు పోనుపాటి లక్ష్మణరావు పట్టణ అధ్యక్షుడు మన్యం వీరాంజనేయులు అసోదు శ్రీనివాసరావు ఇందిరాల పిచ్చయ్య మహిళా అధ్యక్షురాలు రూపారాణి ఆకుల మహేష్ వికలాంగ సోదరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

గరిడేపల్లి జూన్ 16(ప్రజా జ్యోతి): సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలంలోని కీతవారి గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2006-07 బ్యాచ్‌కు చెందిన పదవ తరగతి విద్యార్థులు ఆదివారం పాఠశాల ఆవరణలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు 17 సంవత్సరాల తర్వాత కలుసుకోవడంతో ఆత్మీయంగా పలుకరించుకుని, ఒకరికొకరు తమ తమ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. నాడు పాఠశాలలో గడిపిన మధుర స్మృతులను, జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకొని సంతోషంగా గడిపారు.విందు, వినోదాలతో సాయంత్రం వరకు సందడిగా గడిపారు. అనంతరం నాడు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు.ఈ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు గన్నా వెంకటేశ్వర్లు, సుందరి నరసింహ రావు, హరీష్,శోభన్ బాబు , కవిత,సరిత,భద్రయ్య, వెంకటేష్, నాగుల్ మీరా, వెంకన్న,సైదులు,రాంబాయి, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# మృతుని కుటుంబానికి మాచర్ల సంతోష్ కుమార్ ఆర్థిక సహాయం

చౌటుప్పల్ జూన్ 16 ( ప్రజా జ్యోతి) మండలంలోని కొయ్యలగూడెం గ్రామానికి చెందిన వనం శ్రీకాంత్ ఇటీవల అనారోగ్యం తో మృతి చెందారు. కొయ్యలగూడెం కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ మాచర్ల సంతోష్ కుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆదివారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా మాచర్ల సంతోష్ కుమార్ మాట్లాడుతూ మృతుని కుటుంబానికి అన్ని వేళలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ఏ కష్టం వచ్చినా పార్టీ నాయకత్వం ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎంపీటీసీ జెల్ల ఈశ్వరమ్మ -వెంకటేష్,కొయ్యలగూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎర్ర గుంట వెంకటేష్,రామాలయం చైర్మన్ కొలను మధు సూదన్,గుర్రం మోహన్ రెడ్డి,ఎర్రగుంట నరసింహా,ఏల



మురళి,సూర్కంటి మోహన్ రెడ్డి,పాలాది బిక్షపతి,ఉదరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాలాజీ నగర్ లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

కోదాడ టౌన్ జూన్ 16 ప్రజా జ్యోతి: సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణం గల బాలాజీ నగర్ గ్రామంలో జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల నందు2005–06 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న హుజూర్నగర్ ఎంఈఓ భూక్యాసైదానాయక్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ విద్యార్థులైనటువంటి 2005 –06 పదవతరగతి విద్యార్థులు కలిసి నిర్వహించుకున్న ఆత్మీయ సమ్మేళనం లో పాల్గొనటం ఎంతో ఆనందాన్ని కలిగిస్తుందన్నారు జీవితంలో మరువలేనివి తిరిగి రానివి అవి ఏవైనా ఉన్నాయి అంటే పాఠశాల గుర్తులు మాత్రమేనని తెలియజేశారు ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి చదువుల తల్లి ఒడిలో కలిసి కులం ,మతం ,పేద ,ధనిక అనే తారతమ్యాలు లేకుండా వీడలేని స్నేహబంధం గా ఏర్పడటం దేవుని వరం అన్నారు పాఠశాల తీపిగుర్తులు వీడుతున్న కొద్దీ గుండె బరువు పెరిగేలా ఉంటుందన్నారు అవి అమోఘమైన తీయని నది ప్రవాహంలా పయనించే ఘడియలు పాఠశాలతీపి గుర్తులు మాత్రమేనని గుర్తు చేశారు. అంతేకాక విద్యార్థులు ఎన్ని ఒడిదుడుకులు ఎదురైన జీవితంలో ఆర్థిక బలం ఒకటే కాకుండా సంపూర్ణ ఆరోగ్యం కొరకు జాగ్రత్త వహిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తమతమ కుటుంబాలకు ధైర్యంగా భరోసాగా నిలుస్తూ ఉన్నత స్థాయిలో ప్రతి ఒక్కరు ఉండాలని వారు కోరారు ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్య ప్రకాష్, శ్రీకళ వెంకటరమణ ,మల్లయ్య ,షఫీ ,నాగేశ్వరరావు , మరియు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.











## బాబాయ్ హోటల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

తిరుమలగిరి జూన్ 16 (ప్రజా జ్యోతి): తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన బాబాయ్ హోటల్ ను ప్రారంభించిన తుంగతుర్తి శాసనసభ్యులు ఉద్యమకారుడు మందుల సామేలు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ చాగంటి అనసూయ రాములు మండల పార్టీ అధ్యక్షుడు నరేష్ పి ఎ సి ఎస్ చైర్మన్ పాలెపు చంద్రశేఖర్ సుంకరి జనార్ధన్ కందుకూరి లక్ష్మయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మల్లయ్య కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే:

తిరుమలగిరి జూన్ 16 (ప్రజా జ్యోతి): తిరుమలగిరి మున్సిపల్ పరిధిలోని అనంతరం గ్రామానికి చెందిన కన్నెబోయిన మల్లయ్య మరణించిన విషయం తెలుసుకొని వారికి చిత్రపటానికి పూలమాలలు వేసి కుటుంబ సభ్యులను పరామర్శించిన తుంగతుర్తి శాసనసభ్యులు ఉద్యమకారుడు మందుల సామేలు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ చాగంటి అనసూయ రాములు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్సోజ్ నరేష్ పట్టణ అధ్యక్షుడు పేరాల వీరేష్ పాలకుర్తి అంజయ్య సుంకరి జనార్ధన్ కందుకూరి లక్ష్మయ్య బత్తుల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



## కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ బొంగొని చేరవు గ్రామం

నల్గొండ జూన్ 16, (ప్రజా జ్యోతి): చిట్యాల మండలంలోని బొంగొని చేరవు గ్రామంలో టిపిసిసి అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మరియు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటో



గ్రఫీ శాఖల మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ,మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి నాయకత్వంలో నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ , గౌరవ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం , భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆదేశాలు మేరకు చిట్యాల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుడిపాటి లక్ష్మి నర్సింహ ఆధ్వర్యంలో వేసిన బొంగొని చేరవు గ్రామం నూతన గ్రామ శాఖ కమీటీ ఏకగ్రీవం ఎన్నుకోవడం జరిగింది. బొంగొని చేరవు గ్రామశాఖ నూతన అధ్యక్షుడిగా కందాటి మహేందర్ రెడ్డి అధ్యక్షులు సురుగురి కృష్ణ రెడ్ ఉపాధ్యక్షులు, కట్ట ఆశయ్ వర్కింగ్ ప్రసిడెంట్, బండారు శ్రీకాంత్ రెడ్డి ప్రధాన కార్యదర్శి, సామ ప్రవీణ్ రెడ్డి, కోశాధికారి ,కార్యవర్గ సభ్యులు : గుండమల భిక్షపతి , కొలను బుచ్చి రెడ్డి, సామిడి ప్రవీణ్ రెడ్డి , కందాటి నర్సీ రెడ్డి, ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాటం వెంకన్న, మాజి సర్పంచ్ సామిడి మోహన్ రెడ్డి, అద్దేల లింగా రెడ్డి రామాలయం చైర్మన్ సామీడి సాయి కృష్ణ రెడ్డి మాజీ అధ్యక్షులు తీగల శ్రీధర్ రెడ్డి , మాజీ వార్డ్ సభ్యులు సామిడి యాది రెడ్డి , పాటి అశోక్ రెడ్డి , కోమటి రెడ్డి రవీందర్ రెడ్డి ,కొలను లింగా రెడ్డి ,సామిడి ఆనంద్ రెడ్డి ,కంధాటి వెంకట్ రెడ్డి , కంధాటీ మాధవ్ రెడ్డి ,కంధాటి జీవన్ రెడ్డి, సామిడి గోపాల్ రెడ్డి , సామ జంగా రెడ్డి ,కట్ట దయానంద్ ,కట్ట వినోద్, సామ వెంకట్ రెడ్డి , తీగల శివ రెడ్డి , సామ అంజిరెడ్డి, బండారు కృష్ణ రెడ్డి ,కురెళ్ళ పురుషోత్తం, ఏనాల లక్ష్మ రెడ్డి, మెడబోయిన అంజనేలు గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, యువ నాయకులు,మాజీ వార్డ్ నెంబర్ లో సర్పంచ్ ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు

## సంకేపల్లి ఈషా రెడ్డి మెమోరియల్ హాల్ ప్రారంభించిన ఎమ్మెల్యే మందుల సామేలు

తిరుమలగిరి జూన్ 16 (ప్రజా జ్యోతి):

తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థుల కోసం సంకేపల్లి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో వారి కుమార్తె సంకేపల్లి ఈషా రెడ్డి జ్ఞాపకార్థం ఏర్పాటుచేసిన మెమోరియల్ హాల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే మందుల సామెల్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు కోసం సంకేపల్లి కుటుంబ సభ్యులు ఈషా రెడ్డి మెమోరియల్ హాల్ ను ఏర్పాటు చేసినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు ఏదో కొంతమంది వారి గుర్తు చేసుకోవడానికి ఫోటో పూలు వేసి గుర్తు చేసుకుంటారు కానీ ఈషా రెడ్డి కుటుంబ సభ్యులు సంకల్పంతో తమ కుమార్తె చిరకాలం గుర్తుండి పోయేలా ఇలాంటి కార్యక్రమం చేపట్టడం చాలా సంతోషం విద్యార్థిని విద్యార్థులు కష్టపడి చదివితే ఏదైనా సాధించవచ్చని అన్నారు ఈషారెడ్డి తల్లి మాట్లాడుతూ తను అందరిని చాలా గౌరవించేదని తను ఏ పనైనా సకాలంలోనే పూర్తి చేసి ముందు ఉండేదని ఆమె అన్నారు భవిష్యత్తులో విద్యార్థి విద్యార్థులకు ఎలాంటి సహాయం చేయడానికి అయినా ముందుండి నా వంతు కృషి చేస్తా అని అన్నారు అలాగే 10వ తరగతి పరీక్షలో స్కూలు టాపర్లు అయిన విద్యార్థిని విద్యార్థులకు 5000 రూపాయలను అందించారు ఈ కార్యక్రమంలో సంకేపల్లి సుధీర్ రెడ్డి స్టేట్ ఫైనాన్షియల్ మెంబర్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ చాగంటి అనసూయ రాములు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎల్సోజ్ నరేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకర్ జనార్ధన్ కందుకూరి లక్ష్మయ్య జడ్పిహెచ్ఎస్ ప్రధాన ఉపాధ్యాయుడు శ్రీనివాస్ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు





## అక్రమ గంజాయి రవాణాపై ఎక్సైజ్ శాఖ దాడులు

### 11 మంది యువకుల అరెస్ట్ నాలుగున్నర కేజీల గంజాయి స్వాధీనం

కోదాడ టౌన్ జూన్ 16 ( ప్రజా జ్యోతి): క్రమంగా గంజాయి రవాణా చేస్తున్న 11 మంది యువకులను ఎక్సైజ్ శాఖ దాడులలో పోలీసులు పట్టుకున్నారు. శనివారం కోదాడ పట్టణంలో పలు ప్రాంతాల్లో కోదాడ ఎక్సైజ్ పోలీసులు దాడుల్లో నిర్వహించారు. గంజాయి రవాణా చేస్తూ 11 మంది యువకులు పట్టుబడ్డారు. వారి వద్ద నుండి నాలుగున్నర కేజీల గంజాయి రెండు ఆటోలు,5 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సిఐ శంకరయ్య తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు యాదయ్య గోవర్ధన్ సిబ్బంది ఉన్నారు.



## పట్టణంలో పోలీసుల వెహికల్ మార్చ్

మిర్యాలగూడ, జూన్ 16:–( ప్రజా జ్యోతి ): మిర్యాలగూడ పట్టణంలో ఆదివారం సాయంత్రం డి.ఎస్.పి కె. రాజశేఖర్ రాజు ఆధ్వర్యంలో పోలీసులు వెహికల్ మార్చ్ నిర్వహించారు. ఈ నెల 17న బక్రీద్ పండుగ సందర్భంగా స్థానిక ఎన్ఎస్పీ క్యాంపులోని పోలీస్ సబ్ డివిజన్ కార్యాలయం నుండి సబ్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ ల వాహనాలు సైరన్ మోగిస్తూ మార్చ్ ప్రారంభించారు. శాంతి భద్రతల పరిరక్షణలో ముందుంటామని ప్రజలకు భరోసా కల్పించేందుకు మార్చ్ నిర్వహించామని పోలీసులు పేర్కొన్నారు. వెహికిల్ మార్చ్ లో ఒన్ టౌన్, టూ టౌన్,రూరల్ పోలీస్ ఇన్స్పెక్టర్లు జి.సుధాకర్,పి. నాగార్జున,కె.వీరబాబు,ఎస్ఐ లు శ్రీను నాయక్, రవికుమార్, కృష్ణయ్య, రాంబాబు, కే.నరేష్ కుమార్, దాచేపల్లి విజయ్ కుమార్, బండి మోహన్ బాబు, ఇరుగు రవికుమార్, శోభన్ బాబు, సిబ్బంది పాల్గొన్నారు.





## ఘనంగా ప్రజా జ్యోతి విలేకరి జన్మదిన వేడుకలు

మోతె జూన్ 16 (ప్రజాజ్యోతి ): ఆదివారం మండల కేంద్రంలో ప్రజా జ్యోతి విలేఖరి గురిజాల వెంకన్న జన్మదిన వేడుకలను ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మాలోతు కోటి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మాలోతు కోటి మాట్లాడుతూ ప్రజా జ్యోతి విలేకరి వెంకన్న నిత్యం ప్రజల ప్రక్షాన ఉంటూ ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాడు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ మండల ప్రధాన కార్యదర్శి ఏర్పుల సాయి కృష్ణ, మాజీ ఉపసర్పంచ్ బొర్ర మధుసూదన్, కాంగ్రెస్ మండల యువజన సంఘం నాయకులు ఉప్పల సైదులు, ఆంగోతు బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## పేకాట రాయుళ్ల అరెస్టు

చింతలపాలెం జూన్ 16 (ప్రజా జ్యోతి) :- చింతల పాలెం మండలం నక్కగూడెం లో పేకాట శిబిరం పై పోలీసులు దాడి చేసి పేకాట రాయుళ్ల ను అరెస్టు చేశారు. ఎస్సై సైదిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం నక్కగూడెం గ్రామ శివారులో ఆరుగురు వ్యక్తులు పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు చింతలపాలెం ఎస్సై తమ సిబ్బందితో కలిసి దాడి చేయగా పేకాట ఆడుతున్న వారు పారిపోవడానికి ప్రయత్నించగా నలుగురు నిందితులను పట్టుకొని అరెస్టు చేశారు, నక్కగూడెం గ్రామానికి చెందిన మలావత్ రాంబాబు, గుగులోతు చంద్రావు, గూగులోతు రామారావు, భూక్య సేవ్య పట్టుబడగా, పరారీలో ఉన్న ఇద్దరు మలవత్ రవీందర్, గుగులోతు నాగరాజు గా గుర్తించారు. వారి వద్ద నుండి 2000 రూపాయల నగదు, మూడు బైకులు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై సైదిరెడ్డి తెలిపారు.

## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పట్టుకున్న కొండమల్లేపల్లి పోలీసులు

కొండ మల్లేపల్లి, జూన్ 16, ప్రజా జ్యోతి: నిరుపేదల కడుపు నింపడానికి ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న రేషన్ బియ్యాన్ని కొంతమంది వ్యాపారులు పక్కదారి పట్టిస్తున్నారు. దాంతో ప్రభుత్వ ఆశయానికి గండిపడడంతో పాటు నిరుపేదల కడుపు మాడుస్తున్నారు. కొండ మల్లేపల్లి లో ఆదివారం అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. ఎస్ఐ రామ్మూర్తి తెలిపిన వివరాల ప్రకారం బద్య నాయక్ తండా కి చెందిన నేనవత్ చిరంజీవి తండ్రి జహిల మధ్యాహ్నం సమయంలో ఒక బొలెరో ట్రాలీ వాహనంలో అక్రమంగా తరలిస్తున్న 50 బస్తాలు అనగా సుమారుగా 25 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకొని కేసు నమోదు చేసినట్లు వారు తెలిపారు.



# ఫేమస్ బేకరీలో దారుణం

**కుళ్లిన పండ్లతో జ్యూస్ తయారు చేస్తున్న నిర్వాహకులు**
**కల్తీ జ్యూస్ తాగి పలువురికి అస్వస్థత**
**బేకరీ నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేసిన కస్టమర్లు**
**నిలదీసిన కస్టమర్లతో దురుసుగా ప్రవర్తిస్తున్న బేకరీ నిర్వాహకులు**
**బేకరీ నిర్వాహకం పై ఫుడ్ సేఫ్టీ అధికారులకు ఫిర్యాదు చేసిన బాధితులు**
**విచారణ చేపట్టిన అధికారులు**







హాలియా,జూన్16(ప్రజా జ్యోతి) : నల్లగొండ జిల్లా హాలియా పట్టణం ఫేమస్ బేకరీలో దారుణ ఘటన చోటుచేసుకుంది.కల్తీ జ్యూస్ తాగి పలువురు అస్వస్థకు గురికావడంతో కుళ్ళిన ఫ్రూట్స్ తో జ్యూస్ తయారు చేసిన వ్యవహారం బయటకు వచ్చింది.ఘటనతో బేకరీ నిర్వాహకుల వైఖరి పై కస్టమర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆందోళనకు దిగారు.నిలదీసిన కస్టమర్లతో నిర్వాహకులు దురుసుగా ప్రవర్తించడంతో బాధితులు ఫుడ్ సేఫ్టీ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఘటనపై ఫుడ్ సేఫ్టీ అధికారులు స్థానిక పోలీసులు సంఘటనపై విచారణ చేపట్టారు.అధికారుల విచారణలో బేకరీ నిర్వాహకులు మామిడి వాటర్ మిలాన్ కుళ్లిపోయి పడవేసేటటువంటి పండ్లతో జ్యూస్ నిర్వాహకులు జ్యూస్ తయారు చేసినట్లు అధికారుల విచారణలో తేలినట్లు తెలుస్తోంది.హాలియాలో నిర్వహిస్తున్న బేకరీ చాలా ఫేమస్ ఇట్టి బేకరీ యజమానికి ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా దాదాపుగా 50 బేకరీలు ఉన్నట్లు తెలుస్తుంది.నిర్వాహకులు జ్యూస్ తయారు చేసేందుకు ఒకేసారి ఎక్కువ మొత్తంలో పండ్లు తీసుకొచ్చి నిల్వచేసి తయారు చేస్తున్నట్లు తెలుస్తుంది.దీంతో కొంతమంది అస్వస్థకు గురికావడంతో అసలు విషయం బయటకు పొక్కడంతో బేకరీ నిర్వాహకులు బేకరీ మూసి వేసుకొని పరారీలో ఉన్నట్లు తెలుస్తోంది.ఈ ఘటనపై వెంటనే ఫుడ్ సేఫ్టీ అధికారులు చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు.



# ఘనంగా శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం

నల్లగొండ జూన్ 16, (ప్రజా జ్యోతి): రాష్ట్ర ప్రజలు, నల్గొండ జిల్లా ప్రజలు సుభిక్షంగా ఉండేలా నల్గొండ జిల్లా ధర్వేశిపురం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీర్వదించాలని,రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆకాంక్షించారు. ఆదివారం నల్గొండ జిల్లా కనగల్ మండలం ధర్వేశిపురం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణోత్సవానికి ఆయన సతీమణి శ్రీమతి సబిత తో కలిసి శ్రీ జమదగ్ని సమేత రేణుక ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు సమర్పించారు. అంతేకాక ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు,ఉత్సవ కమిటీ సభ్యులు మంత్రి దంపతులకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. కనగల్ మండలం దరవేశి పురం రేణుక ఎల్లమ్మ అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈరోజు కళ్యాణం నిర్వహించగా మంత్రి దంపతులు హాజరై కళ్యాణం జరిపించారు. కళ్యాణోత్సవానికి హాజరైన భక్తులందరికీ మంత్రి ఉచిత అన్నదానం జరిపించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ నల్గొండ జిల్లా ప్రజలు,రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని, మంచి వర్షాలు కురిసి ప్రజలు పాడి,పంటలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ప్రార్థించినట్లు తెలిపారు. నల్గొండ జిల్లాను అన్ని రంగాలలో తెలంగాణ రాష్ట్రంలోనే ముందు స్థానంలో ఉంచేందుకు కృషి చేస్తానని మంత్రి తెలిపారు. ఈ కళ్యాణ మహోత్సవానికి ఈవో జల్లపల్లి జయరామయ్య,ఉత్సవ కమిటీ చైర్మన్ నగేష్, ప్రధాన అర్చకులు నాగోజు మల్లాచారి, చిలకమర్రి శ్రవణ్ కుమార్ చారి,దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ మహేంద్ర కుమార్, దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ వెంకటలక్ష్మి తదితరులు హాజరయ్యారు.



# త్యాగనిరతికి ప్రతీకగా బక్రీద్

**ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు**
**శ్రీ అదిమహా విష్ణు దేవాలయ చైర్మన్ వరకాంతం జంగారెడ్డి**



చౌటుప్పల్ జూన్ 16 (ప్రజాజ్యోతి) త్యాగనిరతికి ప్రతీకగా జరుపుకునే బక్రీద్ సందర్భంగా దేవలమ్మ నాగారం శ్రీ అదిమహా విష్ణుదేవాలయ చైర్మన్ వరకాంతం జంగారెడ్డి ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. దైవాజ్ఞను అనుసరించి సమాజ హితంకోరి ప్రతీ మానవుడు నిస్వార్థ సేవలను అందించాలనే సందేశం బక్రీద్ మనకు అందిస్తుందని వరకాంతం జంగారెడ్డి పేర్కొన్నారు. తమకు కలిగిన దాంట్లోంచి ఎంతో కొంత ఇతరులకు పంచడమనే దాతృత్వ స్వభావాన్ని బక్రీద్ పండుగ ద్వారా నేర్చుకోవాలని అన్నారు.

## లచ్చిమల్ల సైదులుకు ఘన నివాళి

**టీపీటీఫ్ నాయకులు**

పెన్ పహాడ్ ప్రతినిధి జూన్ 16 (ప్రజా జ్యోతి): పెన్పహాడ్ మండల పరిధిలోని చీదేళ్ళ గ్రామానికి చెందిన క్రి" శే" లచ్చిమల్ల సైదులు వామపక్ష భావజాలంతో జీవితాంతం గడిపారని, వారి కుమారుడు టి యు టి ఎఫ్ రాష్ట్ర సహ అధ్యక్షులు లచ్చిమల్ల వెంకన్న (ప్రభుత్వ ఉపాధ్యాయులు) ను, వారి కుటుంబ సభ్యులను టీపీటీఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చెవుల భిక్షం, జిల్లా నాయకులు పొదిల కృష్ణ, ఎంపిటిసి జూలకంటి వెంకటరెడ్డి మాజీ ఎంపీటీసీ గుర్రం అమృత రెడ్డి, పరెడ్డి వీరారెడ్డి, దయాకర్ రెడ్డి, సురేష్, పెరుమాళ్ళ హుస్సేన్ తదితరులు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు






# సూడో నక్సలైట్ల ముఠాను అరెస్ట్ చేసిన జిల్లా పోలీస్

**ఎస్పీ చందనా దీప్తి**

నల్గొండ జూన్ 16, (ప్రజా జ్యోతి): నల్గొండ ఎస్పీ చందనా దీప్తి మాట్లాడుతూ ..నకిలీ నక్సల్స్ ముఠా ను అరెస్ట్ చేసినట్లు వివరాలు వెల్లడించారు. తుపాకులు దాచిపెట్టి తప్పించుకుందాం అనుకున్నారు కానీ అడ్డంగా పోలీసులకు దొరికారు. గత నెల 28వ తేదీన గుడిపల్లి మండలంలోని ఘనపురం గ్రామం శివారులో ఉన్న పెద్దమ్మ తల్లి గుడి శుభ్రం చేస్తున్న తోటకూరి వెంకటయ్య కి అనుమానాస్పద రీతిలో ఒక మూలన మూడు తుపాకులు కనిపించాయి. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. కేసును విచారణ చేస్తూ దర్యాప్తు చేస్తున్న తరుణంలో ఆ గ్రామంలో కొందరు సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం తోటకూరి శేఖర్ మీద అనుమానం వ్యక్తం చేయడంతో అతనిని అంగడిపేట లో పట్టుకొని విచారణ చేయగా అతను గతంలో కూడా అక్రమ ఆయుధాల కేసులో దోషిగా ఉన్నట్లు అలాగే జైలుకు కూడా వెళ్లారు అని జైలులో రమేష్ అనే వ్యక్తి పరిచయం అవగా జైలు నుంచి బయటకు రాగానే తొందరగా స్థిరపడాలని అతనికి తెలిసిన లక్ష్మీనారాయణ, శ్రీనివాస్ లను కలుపుకొని నకిలీ నక్సల్స్ అవతారం ఎత్తారు.



విశాఖపట్నం లోని జోక్ వీధిలో ఒక బ్యారెల్ గల ఈ తుపాకులు కొనుగోలు చేసారు. అలాగే తుపాకులు ధరించి ధనవంతులు, మైనింగ్ వ్యాపారులను, రియల్ ఎస్టేట్ వ్యాపారులను, రోడ్డు వెంబడి వచ్చే వాహనాలను టార్గెట్ చేసుకొని దోపిడీ చేయాలని ప్రణాళిక చేసినట్లు ఆమె తెలిపారు. శేఖర్ తుపాకులు తన ఇంట్లో పెడితే ఎవరైనా గుర్తిస్తారు అని వాటిని గుడి వద్ద దాచినట్లు అలాగే ధరించడానికి కూడా పెద్దవిగా ఉన్నాయి అని చిన్న తుపాకులు, పిస్టల్ లాంటివి కొనాలి అని ఒక వ్యక్తికి 50 వేలు అడ్వాన్స్ ఇచ్చినట్లు తెలిసింది అన్నారు. అలాగే వీరి మీద అర్మ్స్ ఆక్ట్ అండర్ సెక్షన్ 25 ప్రకారం కేసు నమోదు చేసి రిమాండ్ చేసినట్లు తెలిపారు. ఇంకా దర్యాప్తు కొనసాగితే ఇంకా ఏమైనా విషయాలు తెలిసే అవకాశం ఉంది అని అక్రమ ఆయుధాలను ఎవరు కలిగి ఉన్న వారి మీద చట్ట పరమైన చర్యలు ఉంటాయని ఆమె తెలిపారు ఈ కేసు దర్యాప్తు చేసి నిందితులను పట్టుకున్న గుడిపల్లి పోలీస్ సిబ్బందికి పారితోషికం ఇచ్చి వారిని అభినందించారు ఈ కేసు దేవరకొండ డిఎస్పీ ఆధ్వర్యంలో కొండమల్లేపల్లి సిఐ ధనుంజయ్ సమక్షంలో గుడిపల్లి ఎస్సై నరసింహులు, సిబ్బంది హేమ నాయక్, సత్యనారాయణ ,హట్టినాయక్ ,కొండల్ ,భాస్కర్, మహేష్, గురువారెడ్డి ,లాలునాయక్ పాల్గొన్నారు.

## ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

నలగొండ జూన్ 16, (ప్రజా జ్యోతి): త్యాగానికి ప్రతీకగా ఇస్లాం మతస్థులు జరుపుకునే పవిత్ర పండుగ బక్రీద్ ఈద్ అల్-అధా సందర్భంగా తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ముస్లిం సోదర-సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. దేవుని పై విశ్వాసాన్ని కలిగి, సన్మార్గంలో జీవనాన్ని సాగించాలనే గొప్ప సందేశాన్ని బక్రీద్ పండుగ మానవాళికి ఇస్తున్నదని ఆయన చెప్పారు .భక్తిని ,త్యాగ గుణాన్ని ఈ పండుగ తెలియజేస్తుందని తెలిపారు. తమకు ఉన్నంతలో ఇతరులకు దానం చేయాలి అనే గొప్ప గుణాన్ని బక్రీద్ తెలియజేస్తుందని తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తెలిపారు .



## రాష్ట్ర ముస్లింసోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు

**మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

నల్లగొండ జూన్ 16, (ప్రజా జ్యోతి): ముస్లిం సోదరులందరికి రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. పవిత్రమైన బక్రీద్ పండుగ, త్యాగం, సహనం ఇచ్చే సందేశాలకు ప్రతీక అని.. దైవ ప్రవక్త ఇబ్రహీం త్యాగాన్ని స్మరించుకుంటూ.. ఆత్మీయ ముస్లీం సోదరులందరు ఈ పండుగ జరుపుకుంటారని అయన అన్నారు. కరుణకు, భక్తికి, విశ్వాసానికి, ఐక్యతకు సంకేతమైన ఈ పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆకాంక్షించారు. అల్లా అనుగ్రహం, మహ్మద్ ప్రవక్త ఆశీస్సులు తెలంగాణ ప్రజలందరికీ ఎల్లప్పుడూ ఉండాలని ఆయన అభిలాషించారు.

